ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :122 గురువారం ఫిబ్రవరి 26 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH



- నాలుగు కోట్లకుపైగా నగదు స్వాధీనం
- కార్యాలయ డ్రాయర్‌లో మరో నగదు పట్టివేత
- భువనేశ్వర్‌లో ఆస్తులపై కొనసాగుతున్న సోదాలు



# లంచం కేసులో....
# గనుల డిప్యూటీ డైరెక్టర్ అరెస్ట్

భువనేశ్వర్, ఫిబ్రవరి 25 (మనప్రజాప్రతినిధి):ఒడిశా విజిలెన్స్ అధికారులు భారీ లంచం కేసును వెలుగులోకి తెచ్చారు. కటక్ సర్కిల్‌కు చెందిన గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ దేవవ్రత మొహంతీని రూ.30 వేల లంచం స్వీకరిస్తుండగా అరెస్టు చేశారు. ఈ చర్యను అధికారులు చేపట్టారు. అరెస్టు అనంతరం భువనేశ్వర్‌లోని ఆయన



నివాసం సహా పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో నాలుగు కోట్ల రూపాయలకు పైగా నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇది సంస్థ చరిత్రలోనే అత్యధిక నగదు పట్టివేతగా అధికారులు పేర్కొన్నారు. అదనంగా ఆయన కార్యాలయ డ్రాయర్‌లో మరో లక్ష ఇరవై వేల రూపాయల నగదు కూడా లభ్యమైంది. సోదాల సమయంలో భువనేశ్వర్‌లో ద్వి అంతస్తుల భవనం, సుమారు 130 గ్రాముల బంగారం వంటి ఆస్తులు బయటపడ్డాయి. అనుమానాస్పద ఆస్తుల వివరాలను సేకరించేందుకు అధికారులు మరింత లోతైన విచారణ కొనసాగిస్తున్నారు. ఈ ఘటన ఒడిశాలో సంచలనంగా మారింది. అధికార దుర్వినియోగం, అక్రమ ఆస్తులపై కఠిన చర్యలు కొనసాగిస్తామని విజిలెన్స్ అధికారులు స్పష్టం చేశారు. కేసు నమోదు చేసి మరిన్ని వివరాలు వెలికితీసే దిశగా దర్యాప్తు కొనసాగుతోంది.



# గ్రేటర్ హైదరాబాద్‌లో... ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం




- ఉగాది లోపు మంజూరు పత్రాల పంపిణీ లక్ష్యం
- సొంత స్థలం ఉన్న పేదలకు తొలి ప్రాధాన్యం
- మోడల్ కాలనీలు, డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (మనప్రజాప్రతినిధి): నగరంలోని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనూ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఉగాది పండుగలోపు అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. గ్రేటర్ పరిధిలోని మూడు కార్పొరేషన్ల నుంచి భారీగా దరఖాస్తులు రావడంతో అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. సుమారు 12 లక్షల మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోగా, ప్రాథమిక పరిశీలనలో 18 వేల మందిని అర్హులుగా గుర్తించారు. ఆదాయ పరిమితి, భూ యాజమాన్య పత్రాలు, కుటుంబ పరిస్థితులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని తుది జాబితాను వారం రోజుల్లో ఖరారు చేయాలని భావిస్తున్నారు. సొంత స్థలం ఉండి కూడా ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇల్లు నిర్మించుకోలేని పేదలకు తొలి విడతలో ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఇలాంటి లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించనుంది. అదేవిధంగా మురికివాడల్లో నివసించే వారి కోసం ఇందిరమ్మ మోడల్ కాలనీలు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. జీవనోపాధి దెబ్బతినకుండా వారు నివసిస్తున్న ప్రాంతాల్లోనే ఐదు నుంచి పది అంతస్తుల భవనాలు నిర్మించే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. నగరంలో ఇప్పటికే సిద్ధంగా ఉన్న 28 వేల డబుల్ బెడ్‌రూం ఇళ్లను కూడా అర్హులైన పేదలకు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే మూడు లక్షల ఇళ్లను మంజూరు చేయగా, రెండున్నర లక్షల మంది నిర్మాణ పనులు ప్రారంభించారు. వచ్చే నెలాఖరు నాటికి లక్ష ఇళ్లను పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

# నందిపల్లి నందీశ్వర ఆలయంలో జగన్ ప్రత్యేక పూజలు


- విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొనడం
- పూర్ణకుంభంతో స్వాగతం
- అనంతరం పులివెందులలో ప్రజాదర్బార్



పులివెందుల, ఫిబ్రవరి 25 (మనప్రజా ప్రతినిధి): పులివెందుల పర్యటనలో ఉన్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వేంపల్లి మండలం నందిపల్లి గ్రామంలోని నందీశ్వర ఆలయాన్ని సందర్శించారు. నందీశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం సందర్భంగా ఆయన నందిపల్లికి విచ్చేశారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న జగన్‌కు పండితులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం నంది విగ్రహం వద్ద కొబ్బరికాయ కొట్టి, పూలమాలను సమర్పించారు. విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. హోమ సన్నిధిలో యజ్ఞయాగాది కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమం సందర్భంగా భక్తులతో కూడా ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి స్థానికులతో చర్చించినట్లు సమాచారం. ఈ కార్యక్రమం అనంతరం జగన్ పులివెందుల చేరుకుని తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించనున్నారు. స్థానిక ప్రజల సమస్యలను స్వయంగా విని పరిష్కార మార్గాలపై చర్చించ నున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# ప్రజారోగ్యంపై సీఎం సమీక్ష

- శ్రీకాకుళంలో 76 మందికి చికిత్స
- కల్తీ పాల ఘటనపై కఠిన హెచ్చరిక
- నిర్లక్ష్యానికి తావివ్వొద్దని ఆదేశాలు



అమరావతి, ఫిబ్రవరి 25 (మనప్రజా ప్రతినిధి): ప్రజారోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వొద్దని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను గట్టిగా హెచ్చరించారు. శ్రీకాకుళంలో విజృంభిస్తున్న డయేరియా, రాజ మహేంద్రవరంలో కలకలం రేపిన కల్తీ పాల ఘటనలపై బుధవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పరిస్థితిని స్వయంగా పర్యవేక్షిస్తూ బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. శ్రీకాకుళం జిల్లాలో డయేరియా ప్రభావంతో ప్రస్తుతం 76 మంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. జెమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని, ఒకరికి వెంటిలేటర్‌పై, మరొకరికి డయాలసిస్ ద్వారా చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. ప్రభావిత ప్రాంతాల్లో శుద్ధి చేసిన తాగునీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నామని తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో వైద్య బృందాలను మోహరించి ఇంటింటి పర్యటనలు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. రాజమహేంద్రవరంలో వెలుగుచూసిన కల్తీ పాల ఘటనపై ముఖ్యమంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాల నమూనాల నివేదిక రాగానే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపల్, వైద్యారోగ్య శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ప్రజారోగ్యం పరిరక్షణే ప్రభుత్వ ప్రాధాన్యమని, ఎక్కడైనా అలసత్వం ప్రదర్శించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. జిల్లాల వారీగా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేసి, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.

# రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ కార్యాలయాలకు శాశ్వత భవనాలు

- అద్దె భవనాలకు చెక్
- తొలి దశలో 65 కార్యాలయాలకు నిర్మాణం
- ప్రజలకు గౌరవప్రదమైన సేవలే ప్రభుత్వ లక్ష్యం



హైదరాబాద్, ఫిబ్రవరి 25 (మనప్రజాప్రతినిధి): రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్, ఉప విభాగాధికారి కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడం సరికాదని, ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలనే దృష్టితో ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ కార్యాలయాల నిర్మాణానికి కార్యాచరణ రూపొందించామని చెప్పారు. మొదటి దశలో ప్రస్తుతం అద్దె భవనాల్లో నడుస్తున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఉప విభాగాధికారి కార్యాలయాలకు సకల వసతులతో కూడిన శాశ్వత భవనాలు నిర్మించాలని నిర్ణయించారు. రెండో దశలో శిథిలావస్థలో ఉన్న 170 కార్యాలయాలను పునర్నిర్మించాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్యాలయాలు ఒకే నమూనాలో, ప్రజలకు సులభంగా చేరుకునే విధంగా రూపకల్పన చేయాలని చర్చించారు. స్టాంపులు మరియు నమోదు శాఖలో ఆధునిక వసతులతో సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. గచ్చిబౌలి, మేడ్చల్, పఠాన్ చెరువు ప్రాంతాల్లో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, గచ్చిబౌలి భవనం తుది దశలో ఉందని వెల్లడించారు.గత ప్రభుత్వం సరైన ప్రణాళిక లేకుండా మండలాలు విభజించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కొత్త మండలాలకు అవసరమైన సిబ్బందిని కేటాయించి సేవలను బలోపేతం చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. తక్కువ ఖర్చుతో వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

# యూట్యూబర్ కోమలి ఆత్మహత్య

**-మణికొండలో విషాదం**
**-బ్రేకప్ అనంతరం మళ్లీ కలిసిన మాజీ స్నేహితుడు**
**-మనస్తాపంతో తీసుకున్న తీవ్ర నిర్ణయం?**



హైదరాబాద్, ఫిబ్రవరి 25 (మనప్రజాప్రతినిధి): మణికొండలోని చిత్రపురి కాలనీలో నివసిస్తున్న యూట్యూబర్ కోమలి ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా కలకలం రేపింది. వ్యక్తిగత కారణాలతో తీవ్ర మనస్తాపానికి గురై ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రాథమిక సమాచారం. సమాచారం ప్రకారం, కోమలి మాజీ స్నేహితుడు అఖిల్ రెడ్డి ఆత్మహత్యకు ముందు ఆమె ఇంటికి వెళ్లినట్లు తెలిసింది. ఏడాది క్రితం ఇద్దరూ విడిపోయినప్పటికీ, అతడిని వదిలి ఉండలేక కోమలి తిరిగి సంప్రదించి ఇంటికి పిలిచినట్లు సమాచారం. తనతో కలిసి ఉండాలని కోరగా, అఖిల్ నిరాకరించి వెళ్లిపోయినట్లు చెబుతున్నారు. ఈ ఘటన తర్వాత కోమలి తీవ్ర నిరాశకు లోనై ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానం వ్యక్తమవుతోంది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. వ్యక్తిగత సమస్యలు జీవితాన్ని ముగించుకునే స్థాయికి తీసుకెళ్లకూడదని నిపుణులు సూచిస్తున్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో మాట్లాడటం, అవసరమైతే నిపుణుల సహాయం పొందడం ద్వారా సమస్యలకు పరిష్కారం వెతకాలని సూచిస్తున్నారు. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# హంతకులను అరెస్ట్ చేయాలి కేటీఆర్

**- బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ**
**- పది లక్షలతో ఇల్లు నిర్మాణం.. తక్షణ సహాయంగా లక్ష రూపాయలు**
**- హత్యానేరం కింద కేసులు నమోదు చేసి కఠిన శిక్ష విధించాలని డిమాండ్**



నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 25 (మనప్రజాప్రతినిధి): నాగంకర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన దారుణ ఘటనలో మృతి చెందిన రెండు నెలల పసిపాప కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చిన ఆయన, పది లక్షల రూపాయలతో ఇల్లు కట్టిస్తామని ప్రకటించారు. తక్షణ సహాయంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్న వివిధ వర్గాల నాయకులు, కార్యకర్తలను కలిసి సంఘీభావం తెలిపారు. కుమ్మెరలో జరిగిన ఈ ఘటన తెలంగాణ సమాజం మొత్తం తలదించుకునేలా చేసిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పసిపాప హంతకులకు అండగా నిలబడే ప్రతి ఒక్కరూ దోషులేనని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అయినా, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ ఎవరైనా సరే హంతకులకు మద్దతు ఇవ్వడం పూర్తిగా తప్పని కేటీఆర్ అన్నారు. హంతకుడు ఎవరైనా, ఏ పార్టీకి చెందిన వారైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన ఎనిమిది మందిపై హత్యానేరం కింద కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. బాధిత కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పసిపాపను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించి జైల్లో వేయాలని, అవసరమైతే ఉరిశిక్ష విధించాలని కేటీఆర్ స్పష్టం చేశారు.



# వెలిగొండకు నూతన ఊపు..

**-ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు సీఎం శంకుస్థాపన**
**-రూ.456 కోట్ల భారీ ప్రాజెక్టుకు శ్రీకారం**
**-రైతులతో క్షేత్రస్థాయిలో సమీక్ష**
**-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో చర్చ**



మార్కాపురం, ఫిబ్రవరి 25 (మనప్రజాప్రతినిధి): గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గంలో పర్యటించి వెలిగొండ ప్రాజెక్టుకు కీలకమైన ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు శ్రీకారం చుట్టారు. దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద రూ.456 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేసి ప్రాజెక్టు వేగవంతానికి దిశానిర్దేశం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఎడారిలా మారిన ప్రాంతాలకు నీరందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. ఫీడర్ కెనాల్ లైనింగ్ పూర్తైతే నీటి వృథా తగ్గడంతో పాటు సాగునీటి



సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని వివరించారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే వేలాది ఎకరాలకు సాగునీరు అంది రైతుల జీవనోపాధి బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు అమ్మిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సురవరం గండివీరారెడ్డితో కలిసి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రాజెక్టు నమూనాను వీక్షించి, రైతుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. సాగునీరు ఎప్పుడు అందుతుందనే అంశంపై రైతులు అడిగిన ప్రశ్నలకు సీఎం సమాధానం ఇచ్చి, పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం వెలిగొండ టన్నెల్ పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులపై వివిధ ప్రాంతాల్లోని ఇంజనీరింగ్ బృందాలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఆలస్యం లేకుండా నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను సమయపాలనతో పూర్తి చేయడమే లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి అయితే ప్రకాశం, నెల్లూరు జిల్లాల రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం కలుగుతుందని, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు

# బాసర త్రిపుల్ ఐటీలో.... మరో విద్యార్థిని బలవన్మరణం

**✦ఇంజినీరింగ్ తొలి సంవత్సరం విద్యార్థిని వసంత ఆత్మహత్య**
**✦వసతి గృహంలో విషాద ఘటన**
**✦కారణాలపై దర్యాప్తు ప్రారంభం**






బాసర, ఫిబ్రవరి 25 (మనప్రజాప్రతినిధి): రాష్ట్రంలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ బాసర త్రిపుల్ ఐటీలో మరో విషాద ఘటన చోటుచేసుకుంది. ఇంజినీరింగ్ తొలి సంవత్సరం చదువుతున్న ఆర్. వసంత అనే విద్యార్థిని బాలికల వసతి గృహంలో బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటనతో కళాశాల ప్రాంగణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతురాలి స్వస్థలం వనపర్తి జిల్లా అని అధికారులు తెలిపారు. ఘటన విషయం తెలుసుకున్న సంస్థ సిబ్బంది వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాన్ని బైంసా ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అయితే ఈ ప్రక్రియను అధికారులు అత్యంత గోప్యంగా నిర్వహించినట్లు సమాచారం. ఘటనపై అధికారిక ప్రకటన వెలువడకపోవడం గమనార్హంగా మారింది. వసంత ఆత్మహత్యకు గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. వ్యక్తిగత సమస్యలే కారణమా? విద్యాసంబంధిత ఒత్తిళ్లు ఏమైనా ఉన్నాయా? లేక ఇతర కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకుందా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టే అవకాశం ఉంది. సహవిద్యార్థులు, ఉపాధ్యాయుల నుంచి సమాచారం సేకరించనున్నట్లు తెలుస్తోంది. బాసర త్రిపుల్ ఐటీలో గతంలో కూడా విద్యార్థుల ఆత్మహత్యలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# కుమ్మెర బాధితులకు అండగా ఎస్సీ ఎస్టీ కమిషన్

**-నిందితులపై కఠిన చర్యలకు ఆదేశాలు**
**-బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం**
**-వేగవంతమైన దర్యాప్తు, త్వరిత న్యాయం హామీ**



నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 25 (మనప్రజాప్రతినిధి): జిల్లాలోని కుమ్మెర ఘటన బాధితులకు అండగా నిలుస్తామని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య స్పష్టం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని వెల్లడించారు. బుధవారం కలెక్టరేట్‌లో కమిషన్ సభ్యుడు శంకర్‌తో కలిసి బాధితులను పరామర్శించారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మరియు ఇతర పోలీసు అధికారులతో కలిసి ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. కేసు నమోదు ప్రక్రియ, నిందితులపై తీసుకుంటున్న చర్యలు, బాధితులకు అందిస్తున్న వైద్య సహాయం వంటి అంశాలపై ఆరా తీశారు. చిన్నారి తల్లిదండ్రులు గణేష్, మౌనిక కుటుంబ సభ్యులతో మాట్లాడి ఘటన పూర్వాపరాలు తెలుసుకున్నారు. బాధితులకు అన్ని విధాలా సహాయం అందిస్తామని, నిందితులకు కఠిన శిక్షలు అమలు అయ్యే వరకు కమిషన్ పక్షాన నిలుస్తామని హామీ ఇచ్చారు. దర్యాప్తును వేగవంతం చేసి పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని ఆదేశించారు. 1989 చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.కుమ్మెర ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడినట్లు తెలిపారు. కేసును త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు చేసే దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి తక్షణ ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయల చెక్కు అందజేశారు. వచ్చే మూడు నెలల పాటు నిత్యవసర సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిందితులపై హత్య కేసుతో పాటు ఎస్సీ ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేయాలని సూచించారు. బాధిత కుటుంబానికి భద్రత కల్పించడంతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, గణేష్‌కు ప్రభుత్వ ఉద్యోగం కల్పించే అంశంపై జిల్లా కలెక్టర్‌కు దిశానిర్దేశం చేశారు.

# ప్రజలకు అందుబాటులో లేని... హుస్నాబాద్ మున్సిపల్ ఇన్ వార్డ్ సెక్షన్

హుస్నాబాద్ ఫిబ్రవరి మనప్రజాప్రతినిధి.25): హుస్నాబాద్ మున్సిపల్ సిబ్బంది ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారు తెలియనటువంటి పరిస్థితి 12:00 దాటినా కూడా ఇన్వార్డులో సిబ్బంది లేని పరిస్థితికమిషనర్ జర పట్టించుకోండి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఇన్వార్డులు అధికారులను నియమించండి కొత్త పాలకవర్గము మున్సిపల్ కార్యాలయము నందు పూర్తి స్థాయిలో అధికారులు ఉండే విధంగా చర్యలు తీసు కోవాలి పనిచేయునటువంటి ఆఫీసు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని బి కే ఎస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి డిమాండ్



# హుస్నాబాద్ మునిసిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన డండి లక్ష్మిని సన్మానించిన

హుస్నాబాద్ ఫిబ్రవరి// మనప్రజాప్రతినిది. 25: బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుకంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు (నీలగిరి ఎక్స్ ప్రెస్ హుస్నాబాద్ ఫిబ్రవరి 25) హుస్నాబాద్ మునిసిపల్ చైర్మన్ గా ఇటీవల నూతనంగా ఎన్నికైన డండి లక్ష్మి కొమురయ్య ని ఈరోజు భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు,కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు మునిసిపల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఐదు యేళ్లలో హుస్నాబాద్ పట్టణంను ఉన్నత స్థాయిలో అభివృద్ధి చేసి ఉత్తమ చైర్మన్ గా ఎదగాలని ఆకాంక్షిశీ చారు. ఈకార్యక్రమంలో మల్లేష్, సుభాష్ పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల ముగ్గులు ముగ్గు పోసిన కౌన్సిలర్

హుస్నాబాద్ ఫిబ్రవరి //మన ప్రజాప్రతినిది , 25: హుస్నాబాద్ నియోజక`వర్గంలో 19వ వార్డు వార్డు ఇందిరమ్మ ఇండ్ల ముగ్గులు ముగ్గు పోసిన కౌన్సిలర్ బత్తుల స్వరూప రవీందర్ ముగ్గు పోయట కార్యక్రమం వార్డు సభ్యులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# బేసిక్ కంప్యూటర్ స్కిల్స్ పైన సర్టిఫికెట్ కోర్స్

హుస్నాబాద్ ఫిబ్రవరి// మనప్రజాప్రతినిధి. 25: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ లో "కంప్యూటర్ లో బేసిక్స్ పైన సర్టిఫికెట్ కోర్స్" రెండవ బ్యాచ్ ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్, కోర్సు డైరెక్టర్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి తెలిపారు. ఈ కోర్సులో చేరుటకు ఇంటర్మీడియట్, డిగ్రీ చదువుతున్న మరియు డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు, అలాగే హుస్నాబాద్ ప్రాంతంలో ఉంటున్న ఇతరులు ఎవరైనా ఆసక్తి ఉంటే అప్లై చేసుకోవచ్చని తెలిపారు.మన కళాశాలో ఉన్న ఆధునాతన కంప్యూటర్ ల్యాబ్ ను శిక్షణకు ఉపయోగిస్తామని తెలిపారు. ఈ శిక్షణకు గాను 400 రూపాయలు ఫీజు, కోర్సు కాల పరిమితి రెండు నెలలు ఉంటుందని తెలిపారు. కోర్సులో భాగంగా ఉచితంగాస్టడీ మెటీరియల్ మరియు కోర్సు పూర్తయ్యాక సర్టిఫికెట్ కూడా ఇస్తామని తెలియజేశారు. ఈ శిక్షణ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, వారి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. అప్లికేషన్ ఫారం, ఇతర వివరాలకు కోర్సు కన్వీనర్ డాక్టర్ వడ్నాల చంద్రమౌళి సెల్ 8897402310 లో కానీ ప్రత్యక్షంగా కాలేజీకి వచ్చి కానీ సంప్రదించగలరు.అప్లికేషన్ ఆఖరుతేది 5 అని తెలిపారు.జారీచేసింది ప్రిన్సిపాల్



# ప్రజాప్రతినిధి పత్రికా కథనానికి స్పందించిన అధికారులు

సరుబుజ్జిలి//ప్రజాప్రతినిధి న్యూస్ :రోడ్డు కొలతలలో అవకతవకలు గుర్తించిన ఏ. ఈ. నాయక్. – సరుబుజ్జిలి : మండలం లో కూటమి ప్రభుత్వం చొరవతో మండలకేంద్రం లోని నందికొండ జంక్షన్ నుండి నలుగువైపులా కొంత మేర సుమారు 9 కోట్ల అంచనా వ్యయం తో రహదారి అభివృద్ధి పనులు జరుగుతున్నది విదేతమే. అయితే జంక్షన్ నుండి పాలకొండ వైపు రహదారికి ఇరువైపులా కాలువ నిర్మాణంలో అవకతవకలు చోటు చేసుకున్నట్లు స్థానికులు అధికారులకు దరఖాస్తు చేయగా. ఈ విషయమై ఆర్ అండ్ బి అధికారి నాయక్ పర్యవేక్షించారు. కొన్ని చోట్ల కొలతల తప్పులు గుర్తించి ఆయా నిర్మాణాలను తొలిగించామని, రికార్డు ప్రాప్తికి కచ్చితమైన కొలతలను నిర్ధారించమని తెలిపారు. రోడ్డు నిర్మాణ కాంట్రాక్ట్ యొక్క సిబ్బందిని మండలించినట్లు తెలిపారు. మొరోసారి ఇటువంటి చర్యలకు పాల్పడితే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుంటామని తెలిపారు.






# ఇంటర్ మొదటి రోజు పరీక్ష ప్రశాంతం....

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా: ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ భాష పేపర్ -1 పరీక్షకు 17 వేల 667 మంది హాజరు విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి గాంధీచౌక్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖమ్మం జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్ష మొదటి రోజు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్, గాంధీచౌక్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరు, పరీక్షా కేంద్రం నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూలి జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహిస్తూ, విద్యార్థు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగునీరు సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని తెలిపారు. పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, టాయిలెట్ నిర్వహణ సక్రమంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ దైర్యం చెప్పారు. పరీక్ష సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, భాద్యతగా నిర్వహించాలని, ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.మొదటి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ భాష పేపర్-1 పరీక్షకు జనరల్, ఒకేషనల్ కలిపి 18 వేల 258 మంది హాజరు కావాల్సి ఉండగా, పరీక్షకు 17 వేల 667 మంది హాజరు కాగా, 591 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఎక్కడా మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదని, మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ వెల్లడించారు.జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రం తనిఖీ సమయంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, సంబంధిత అధికారులు, తదితరులు వున్నారు.





# భూసార పరీక్షలతోనే నిర్దిష్ట క్షేత్రస్థాయి పోషక నిర్వహణ సాధ్యం

మనప్రజాప్రతినిధి//జలుమూరు: భూసార పరీక్షల ద్వారానే పంటకు అవసరమయ్యే ప్రధాన మరియు సూక్ష్మపోషకాల స్థాయిని గుర్తించి తదనుగుణమైన పంటలు వేసి, ఎరువుల యాజమాన్యం పాటించడం వలన మేలైన దిగుబడులు సాధించవచ్చని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సీనియర్ ఏరియా మేనేజర్ పి తవిటినాయుడు అన్నారు. బుధవారం నరసన్నపేట మండలం లో స్థానిక గోపాలపెంట గ్రామంలో దాలి వెంకటరమణ పొలంలో భూసార పరీక్షల కోసం మట్టి నమూనా సేకరణ విధానంపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ "ప్రతి రైతు భూసార పరీక్షలు చేసుకోవడం వలన రసాయన ఎరువులు పై అనవసర ఖర్చును తగ్గించుకోవచ్చు అని, అంతేకాకుండా అవసరమైన మోతాదులో మాత్రమే ఎరువులు వాడటం వలనఎరువులు నిరుపయోగం కాకుండా నివారించవచ్చని" అన్నారు. ఈ ఏడాది రైతుల ప్రయోజనార్థం డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భూసార పరీక్షల వనరుల కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, భూసార పరీక్షలు చేయించుకునే రైతులకు పరీక్ష నివేదిక ఆధారంగా భూమి చౌడు గుణం, పోషకాల శాతం, కాలుష్యాన్ని గుర్తించి దానికి అనుగుణంగా నిర్దిష్ట క్షేత్రస్థాయి పోషక నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేసారు. భూసార పరీక్షల్లో కేవలం భౌతిక రసాయనిక లక్షణాలు తెలుసుకుంటే సరిపోదని నేల అంతర్భాగంలోని జీవ సంబంధిత లక్షణాలను కూడా తెలుసుకున్నప్పుడే సమగ్రపోషక యాజమాన్యం సాధ్యమవుతుందని రైతులకు అవగాహన కలిగించాలని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సమన్వయకర్త సింగంపల్లి అప్పల సూర్య నారాయణ మరియు బొడ్డు సాయి అన్నారు.అనంతరం అభ్యుదయ రైతు పొలంలో మట్టి నమూనా సేకరించే విధానంపై క్షేత్రస్థాయిలో అవగాహన కలిగించారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.




# కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న పాట్నా హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి అనుపమ చక్రవర్తి

మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: జనగామ నియోజకవర్గం, కొమురవెల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయాన్ని పాట్నా హైకోర్టు గౌరవ న్యాయమూర్తి,శ్రీమతి అనుపమ చక్రవర్తి, దర్శించుకొని స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆమెకు పూర్ణకుంభ స్వాగతం పలికారు.అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించబడినవి.పూజల అనంతరం వేద ఆశీర్వచనం అందజేయబడింది.తదనంతరం స్వామివారి శేషవస్త్రాలు,స్వామివారి చిత్రపటం మరియు ప్రసాదములు సమర్పించబడినవి.ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో వెంకటేష్,పర్యవేక్షకులు ఎన్.చంద్రశేఖర్,ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్,ఉప ప్రధాన అర్చకులు సాంబయ్య, ముఖ్య అర్చకులు ఆంజనేయులు,మనోహర్,అర్చకులుబసవేశ్వర్, జగదీశ్వర్,తదితరులు పాల్గొన్నారు.అలాగే చేర్యాల కోర్టు సూపరింటెండెంట్ సుధాకర్,న్యాయమూర్తి వెంట ఉన్నారు.



# పంటలకు నీళ్లులేక రైతన్న కంటతడి

సరుబుజ్జిలి//ప్రజాప్రతినిధి :సాగునీరు లేక రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. పచ్చని పంట కండ్లముందే ఎండుతుంటే గుండెలు బాదుకుంటున్నారు. ప్రాజెక్టుల్లో నిండుగా నీళ్లున్నా పొలాలకు నీళ్ల పారటంలేదు. భూగర్భ జలాలు అడుగంటడంతో బోరుబావులు నీళ ్లపోయక పంటలు దెబ్బతింటున్నాయి పంటలకు నీళ్లలేక రైతన్న కంటతడిఓ వైపు వట్టిపోయిన బోర్లు మరోవైపు కరెంటు కోతలుసాగునీరు లేక ఎండుతున్న వరిదిగువన నీరులేక ఎండుతున్న పంటలుప్రాజెక్టులో నీళ్లున్నా సాగుకు అందని దైన్యం'పాలవలస గోడువెళ్లబోసుకున్న రైతులుసాగునీరు లేక రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. పచ్చని పంట కండ్లముందే ఎండుతుంటే గుండెలు బాదుకుంటున్నారు. ప్రాజెక్టుల్లో నిండుగా నీళ్లున్నా పొలాలకు నీళ్ల పారటంలేదు. భూగర్భ జలాలు అడుగంటడంతో బోరుబావులు నీళ్లపోయక పంటలు దెబ్బతింటున్నాయి. కరెంటు కోతలు లోవోల్టేజీతో బోరుమోటర్లు కాలి రైతుల జేబులకు చిల్లులు పడుతున్న విషయాలు సరుబుజ్జిలి మండలం లో పాలవలస గ్రామం లో వెలుగుచూశాయి. సీజన్ 30 ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేశారు. కింద వరి, జొన్న, కూరగాయ పంటలను సాగుచేశారు. రైతులు అత్యధికంగా వరి, సాగు చేశారు. 30 ఎకరాల్లో రైతులు వరి వేశారు. 30ఎకరాలకు సాగునీరు అందక వరి, ఎండిపోయే ప్రమాదం ఉన్నది.నీరు మా పొలాలకు నీరు ఇవ్వండి



మన ప్రజాప్రతినిధి దినపత్రిక



# మీ భద్రతే మా లక్ష్యం పోలీస్ కమిషనర్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంమీ భద్రత మా లక్ష్యం మని,భద్రత ప్రమాణాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా సురక్షితంగా గమ్యం చేరడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం,పోలీస్ శాఖ నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రెండోవ విడత రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా వారం రోజుల పాటు నిర్వహిస్తున్న రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ హెడ్ క్వాటర్స్ లోని పోలీస్ కళ్యాణ మండపంలో బుధవారం ఆటో డ్రైవర్ల అవగాహన కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ హాజరై రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..రోడ్డు భద్రత నియమాలపైన అవగాహన లోపం వల్ల రోడ్డు ప్రమాదాలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయన్నారు.నిర్ణీత వేగ పరిమితిని పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని అన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం, ఓవర్ టేక్ వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమన్నారు. "సురక్షిత ప్రయాణం సంతోషకర గమ్యం" అనే లక్ష్యంతో అందరూ కలిసి పని చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల ఒక్కరి బాధ్యత కాదని, సమాజం మొత్తంగా ముందుకు వస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు. 'అరైవ్ అలైవ్' ఒక ఉద్యమంగా మారాలి ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక అవగాహన కార్యక్రమంగా కాకుండా, ప్రజా ఉద్యమంగా మార్చాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఇతరులను కూడా ప్రోత్సహిస్తేనే నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, అప్పలనాయుడు, ఎస్సై లు పాల్గొన్నారు.

# ప్రమాదాల నియంత్రణకు రోడ్డు సేఫ్టీ అందరి బాధ్యత...



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి రోడ్డు భద్రతా పనులు వేగవంతంగా పూర్తి చేయాలి ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి చర్యలు చేపట్టాలి ప్రధాన జంక్షన్ ల వద్ద రోడ్లపై గో స్లో వైట్ పేయింట్, భద్రతా సూచికలు ఏర్పాటు రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన రోడ్డు భద్రతా పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చేపట్టిన పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి, స్పష్టమైన మార్పు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశిం చారు.బుధ వారం ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డాటాబేస్ ఆధారంగా జిల్లాలో గుర్తించిన ముఖ్యమైన 30 ప్రమాద ప్రాంతాలలో చేపట్టిన రోడ్డు భద్రతా పనులలో భాగంగా ఏదులాపురం మున్సిపాలిటీ లోని వెంకటగిరి క్రాస్ రోడ్, కోదాడ క్రాస్ రోడ్, వరంగల్ క్రాస్ రోడ్డు, ఏదులాపురం జంక్షన్ ప్రాంతాలలో మున్సిపల్ చైర్మన్ పోకబత్తిని అనిత తో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి రోడ్డు భద్రతా పనులను పరిశీలించారు. అనంతరం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని బైపాస్ రోడ్డు, కొత్త బస్టాండ్, ఎన్టీఆర్ సర్కిల్, బల్లేపల్లి సెంటర్, రఘునాథపాలెం ఆపిల్ సర్కిల్ ప్రాంతాలలో మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి రోడ్డు భద్రతా పురోగతి పనులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రోడ్డు భద్రత కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.జిల్లాలో ప్రమాదాలకు గురయ్యే అవకాశమున్న 30 బ్లాక్ స్పాట్స్‌ను శాస్త్రీయంగా గుర్తించి, అక్కడ స్పీడ్ కంట్రోల్ చర్యలు చేపట్టామని తెలిపారు. రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డులు, జీబ్రా క్రాసింగ్‌లు, పాదచారుల మార్గాలు, రోడ్ స్టడ్స్, క్యాట్ ఐస్, సోలార్ బ్లింకర్స్, క్రాష్ బారియర్స్, థర్మోప్లాస్టిక్ లైన్ మార్కింగ్ వంటి భద్రతా చర్యలను సమగ్రంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ప్రధాన జంక్షన్ల వద్ద రోడ్డుపై "గో స్లో" వైట్ పేయింట్ వేయడం, స్కూల్ జోన్‌ల వద్ద ప్రత్యేక హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, స్పీడ్ బ్రేకర్లు సరిగ్గా నిర్మించడం వంటి చర్యలు ప్రజల్లో అప్రమత్తత పెంచుతాయని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రోడ్డు యాక్సిడెంట్ డిటెక్షన్ సెంటర్ (ఐఆర్ఏడి) డేటాను సమీక్షించి, ప్రమాదాల ప్రధాన కారణాలను విశ్లేషించి చర్యలు తీసుకోవాలని అన్నారు. రాబోయే 15 రోజుల్లోనే మార్పు కనిపించేలా అధికారులు పనిచేయాలన్నారు. పనులు పూర్తి చేయడమే కాదు, నాణ్యతను కూడా నిర్ధారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.నగర పరిధిలో నూతన రహదారుల నిర్మాణంలో డ్రైనేజీ వ్యవస్థను తప్పనిసరిగా కల్పించాలని, అవసరమైన ప్రాంతాలలో పుట్ పాత్ ల నిర్మాణం చేపట్టాలని, వర్షాకాలంలో రోడ్లు దెబ్బతినకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, నూతన పాలకవర్గం, అధికారులు సమన్వయంతో పనిచేస్తే మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దవచ్చని కలెక్టర్ తెలిపారు.రోడ్డు ప్రమాదం జరిగాక స్పందించడం కంటే, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమైనది అన్నారు. అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నియమాలను పట్టించుకోకపోవడం, యువత స్పీడ్‌పై నియంత్రణ ఉండకపోవడం వలన డ్రైవింగ్ సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. రోడ్డు భద్రత ప్రభుత్వ చర్యలతో పాటు ప్రజల సహకారం తో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబ్, పబ్లిక్ హెల్త్ ఇ ఇ రంజిత్, నేషనల్ హైవే పిడి దివ్య, ఈఈ యుగంధర్, ఎదులాపురం మున్సిపల్ కమీషనర్ మున్వర్ అలీ, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జున పట్ల గ్రామంలో దుర్గామాత గుడి భూమి పూజ కార్యక్రమం





మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజక వర్గం:జనగాం నియోజక వర్గం చేర్యాల మండలం అర్జునపట్ల గ్రామంలో నూతన దుర్గామాత గుడి భూమి పూజ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ నాగపురి.రాజలింగం తో కలిసి పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి.కిరణ్ కుమార్ గౌడ్.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లింగంపల్లి.చంద్ర శేఖర్, ఉప సర్పంచ్ మంతపురి.భూమయ్య గౌడ్ మరియు గ్రామస్తులు భూమి పూజ కార్యక్రమం కోసం వచ్చిన అతిథులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేర్యాల మండల అధ్యక్షుడు మరియు అకునూర్ గ్రామ సర్పంచ్ కొమ్ము.రవి మరియు చేర్యాల ఏడవ వార్డ్ కౌన్సిలర్ పోతుగంటి.ప్రసాద్ గౌడ్,అర్జునపట్ల వార్డ్ మెంబెర్స్,కాంగ్రెస్ నాయకులు,గ్రామ పెద్దలు,యువకులు, గ్రామస్తులు,పాల్గొనడం జరిగింది.

# పీఎం శ్రీ చేగుంట హై స్కూల్ లో చేగుంటలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 25: చేగుంట మండల కేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా బోధన చేయడం చాలా ఆనందంగా ఉందని వారన్నారు. కలెక్టర్ గా అజయ్, డిప్యూటీ కలెక్టర్ గా రఘురాం, డిఇఓ గీతిక గా, ఎంఈఓ గా గాయత్రి, ప్రధాన ఉపాధ్యాయులు గా సంచలన, ఎమ్మార్వో గా హర్షవర్ధన్, ఉపాధ్యాయులుగా వాణి, అర్చన, అంకిత, అక్షయ, వైష్ణవి, ధనుష్, నితీష్ కుమార్, భాను చరణ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నీరజ, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుల రాజేశ్వర్, రఘుపతి, రాధ,రమ,రమాదేవి,చల్లా లక్ష్మణ్,సురేందర్, భవాని,సరస్వతి, వెంకటేష్,శ్రీవాణి, మనోహర్,రేఖ,శారద,ఉమాదేవి, ఉమామహేశ్వరి, సత్యనారాయణ, సిఆర్పి రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# చేగుంట 3వ వార్డులో ముమ్మరంగా అభివృద్ధి పనులు డ్రైనేజీ నిర్మాణానికి శ్రీకారం




మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 25: చేగుంట పట్టణ గ్రామ పంచాయతీ పరిధిలోని 3వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వార్డు మెంబరు చిట్టబోయిన శ్రీ రమణి శ్రీనివాస్, ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయి. ఇందులో భాగంగా వార్డులో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ నేడు అధికారికంగా భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులోని మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఈ డ్రైనేజీ పనులను చేపట్టినట్లు, గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు వంశీ, శివలక్ష్మి, సాయిబాబా, రవి, మౌనిక, నాగరాణి, ఉదయ్ రాజ్ తో పాటు స్థానిక నాయకులు, వార్డు ప్రజలు, పాల్గొన్నారు.

# పోలంపల్లి అభివృద్ధికి కోదండరాం హామీ సర్పంచ్



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 25:చేగుంట మండలం పోలంపల్లి సర్పంచ్ కొండిరాజ్యలక్ష్మి స్వామి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను హైదరాబాద్ లోని తన స్వగృహంలో బుధవారం కలిశారు. పోలంపల్లి గ్రామ సమస్యలను ఎమ్మెల్సీ కోదండరాం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.గ్రామ సమస్యలపై ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి గ్రామాభివృద్ధికి నిధులు అందజేస్తామని హామీఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు చింతకాయల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి కేసుపై గంగుల కమలాకర్ ప్రశ్నలు



హైదరాబాద్, ఫిబ్రవరి 25 (మనప్రజాప్రతినిధి): ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై నమోదు చేసిన కేసును సీఐడీకి బదిలీ చేయడంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సాధారణంగా నమోదు చేసిన కేసును ఉన్నత దర్యాప్తు సంస్థకు ఎందుకు అప్పగించారో ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆయన ప్రశ్నించారు. మత మార్పిడి చేస్తున్నాడని కౌశిక్ రెడ్డి ఎక్కడా ప్రస్తావించలేదని, అయినప్పటికీ నిరాధార ఆరోపణలు చేస్తూ కేసు నమోదు చేశారని గంగుల కమలాకర్ ఆరోపించారు. రాజకీయ కక్షసాధింపుల కోసమే ఈ చర్యలు తీసుకుంటున్నారనే అనుమానం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులపై ఇలాంటి కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. డీజీపీ శివధర్ రెడ్డి ఇప్పటికైనా ఎమ్మెల్యేలను వేధించే ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం మానేయాలని గంగుల కమలాకర్ సూచించారు. చట్టపరమైన విధానాలు నిష్పాక్షికంగా అమలు కావాలని, రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా వ్యవహరించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులకు గౌరవం ఉండాలని, అనవసర కేసులతో వేధింపులు ఆపాలని గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం తగిన వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# శాంతిభద్రతలపై డీజీపీకి బిజెపి ఫిర్యాదు

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (మనప్రజాప్రతినిధి): తెలంగాణలో ఇటీవల చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు, క్షీణిస్తున్న శాంతిభద్రతలపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఆధ్వర్యంలో పార్టీ నాయకుల బృందం రాష్ట్ర డీజీపీకి లిఖితపూర్వక ఫిర్యాదు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా చట్టవ్యవస్థపై ఆందోళన వ్యక్తం చేస్తూ పలు ఘటనలను డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. బాన్సువాడలో ఒక దుకాణంలో భక్తిగీతాలు వింటున్న హిందూ మహిళను ఓ వ్యక్తి వేధించడమే కాకుండా, దాన్ని ప్రశ్నించిన ఆమె కుటుంబ సభ్యులపై దాడి జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం పెద్ద గుంపుగా ఏర్పడి కొందరు హిందువుల ఇళ్లపై, పోలీసు స్టేషన్‌పై రాళ్లదాడికి పాల్పడి భయాందోళనలు సృష్టించారని ఆరోపించారు. రుద్రూర్‌లో చిన్న గొడవను ఆపేందుకు ప్రయత్నించిన స్థానిక మహిళా న్యాయవాది గౌటి కళ్యాణి తదితరులపై మూకుమ్మడిగా కర్రలతో దాడి చేసి గాయపరిచిన ఘటనను కూడా వివరించారు. కామారెడ్డిలో సుమారు 500 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి క్యాంపు కార్యాలయంపై దాడికి దిగారని, ఇది శాంతిభద్రతలకు విఘాతం కలిగించిందని పేర్కొన్నారు. ఈ